సోమవారం । తెలంగాణ
11 మే 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..

పాలేరు మే 10(నినాదం)

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. మధిర నుంచి కూసుమంచి వరకు జరిగిన పలు శుభకార్యక్రమాల్లో పాల్గొని జనంతో మమేకమయ్యారు. తొలుత మధిర పట్టణం జిలుగుమాడులో బోయిన శ్రీనివాసరావు – చిలక పున్నయ్యల పిల్లల వివాహ వేడుకకు హాజరైన మంత్రి, అనంతరం ఖమ్మం నగరంలోని శ్రీనివాసనగర్‌లో వేప అంజయ్య, సామల సత్యం కుమారుల వివాహాలకు, మామిళ్లగూడెంలో తూము అనిల్ కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. దానవాయిగూడెంలో కొలిచలం గురునాథం కుమారుడి శుభకార్యానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కైకొండాయిగూడెంలోని శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఖమ్మం ఎస్ ఆర్ హోమ్స్ లో దేవరపల్లి శ్రీనివాస రెడ్డి, ఏదులాపురం మున్సిపాలిటీ

పరిధిలోని సాయి ప్రభాత్ నగర్ లో నాగేంద్రప్రసాద్ నివాసాల్లో జరిగిన ఉప్పలమ్మ, మైసమ్మ తల్లి వేడుకల్లో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాలలో బానోత్ తేజా కుమార్తె వివాహానికి, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లిలో పిట్టల గణపయ్య కుమారుడి పెళ్లికి, కేబీఆర్ నగర్‌లో షేక్ మోసిన్ ఖాన్ కుమారుడి రిసెప్షన్ వేడుకకు హాజరై పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. చివరగా కూసుమంచి మండలం పెరిక సింగారంలో సంద్ర ఉపేందర్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయా ప్రాంతాల్లో మంత్రి పొంగులేటికి ప్రజలు, నాయకులు ఘనస్వాగతం పలికారు.

మంత్రి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరణ..

నేలకొండపల్లి మండలం లోని మోటాపురం లో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరిగే మహోత్సవాలకు రావాలని కమిటి ప్రతినిధులు మంత్రి శ్రీనివాసరెడ్డి ని అహ్వానించారు. ఆదివారం మంత్రి శ్రీనివాసరెడ్డి ని కలిసి ఉత్సవాలకు రావాలని కోరారు. అనంతరం మహోత్సవాల కరపత్రం ను ఆవిష్కరించారు. దేవాలయం 12 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 13, 14, 15 తేదిలలో జరగనున్న ఉత్సవాలను విజయవంతం చేయాలని పంచాయతీ సర్పంచ్ ఏలూరి రామారావు కోరారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటి ప్రతినిధులు,ఇంటూరి ఆశోక్, చావా కిరణ్, హనుమంతరావు. రావెళ్ల కృష్ణారావు, భాగం మురళీ, చావా రవి. చావా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామిక తెలంగాణను నిర్మించేందుకు కదలాలి

- 12న టీజేఎస్ ప్లీనరీకి లక్షలాది మంది తరలిరావాలి
- టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు

పాలేరు మే 10(నినాదం)

ప్రజాస్వామిక తెలంగాణను నిర్మించేందుకు ప్రతీ ఇంటి నుంచి కదలిరావాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం పలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ జన సమితి ప్లీనరీ ఈ నెల 12 న హైద్రాబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాలుగో ప్లీనరీ కి ప్రతీ ఇంటి నుంచి తెలంగాణ వాదులు రావాలని సూచించారు. ప్లీనరీ లో పార్టీ భవిష్యత్ కార్యచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. ఉద్యమ ఆకాంక్షలను సాధించేందుకు మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. రానున్న స్థానిక ఎన్నికల కు కార్యకర్తలను సమాయత్తం చేయనున్నట్లు తెలిపారు. అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్న పార్టీల వైఖరి పై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ప్లీనరీ కి లక్షలాది మంది తెలంగాణ వాదులు హాజరు కావాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు. భట్టు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ సభకు భారీగా తరలిన బీజేపీ శ్రేణులు

మల్హర్, మే 10 (నినాదం):

మల్హర్ మండలం నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హైదరాబాద్‌కు విచ్చేస్తున్న సందర్భంగా మలహర్ రావు మండల్ అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ గంగాధర సమ్మయ్య, వెన్నపురెడ్డి తిరుపతి రెడ్డి, వేమునూరి సతీష్ రెడ్డి, తోటపల్లి మహేందర్ రెడ్డి, ఆకుల రాజేశం, వేల్పుల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో విద్యుతాఘాతానికి 2పాడి గేదెలు మృతి

మిర్యాలగూడ, మే 10(నినాదం):

మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా సుమారు రూ.2లక్షల విలువైన రెండు గేదెలు ఆదివారం మృతి చెందాయి. తడకమళ్ల గ్రామానికి చెందిన పేద రైతు, గీత కార్మికుడు శ్రీనివాస్ కు చెందిన 2 పాడిగేదెలు మేత కోసం పొలాల వెంట తిరుగుతున్న క్రమంలో గేదెలపై కరెంట్ తీగలు పడడంతో అక్కడికక్కడే చనిపోయాయి. వాటి విలువ సుమారు 2లక్షల రూపాయలుంటుందని బాధిత రైతు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రవినాయక్, నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన శ్రీనివాస్ కు అన్యాయం జరిగిందని వారు తెలిపారు. గీత కార్మికుడి జీవనాధారమైన రెండు పాడి గేదెలు చనిపోవడం విచారకరమని సదరు రైతును ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్

ఆధ్వర్యంలో వైద్య శిబిరం

పాలేరు మే 10(నినాదం)

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 41వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 126మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీ జీర్ణకోశ సమస్యలకు,నేత్ర వైద్య చికిత్సలతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు.ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అందువలన ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కోసం నిరంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ పాటుపడుతుందని తెలియజేశారు.వైద్య సేవలు అందించిన డాక్టర్ రంజిత్ రావెళ్ల ఎంబీబీఎస్,ఎండి, జనరల్ మెడిసిన్, డాక్టర్ శ్రీకాంత్ ప్రముఖ వైద్యులు, డాక్టర్

జయశ్రీ అడపా నేత్ర వైద్య నిపుణులు కు వైద్య సేవలకు సహకారం అందించిన వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీపీ చెక్ చేసి,మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన ఈగ అనిల్ కుమార్ ,గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, షేక్ తానీష ,ఎన్టీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు కీర్తిశేషులు సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు. వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ఆరోగ్య సేవలు పొందడానికి వచ్చినవారికి కోదూరు వెంకటాచారి మజ్జిగ పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ సెక్రటరీ కే వీ రెడ్డి,కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, కొంగర నారాయణ రావు,పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్,వాలంటీర్ సేవలు అందించిన వల్లంచెట్ల భాస్కరరావు, షేక్ అబ్దుల్ నబీ, దండా సైదారావు, మంకెనపల్లి నరసింహారావు, కొత్తా రాణి, కోదూరి రామకృష్ణ,కాలువ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మోడీ సభకు బయలుదేరిన బిజెపి శ్రేణులు

రాజేంద్రనగర్ మే 10 (నినాదం):

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మణికొండ ,నిక్నంపూర్ డివిజన్ ల నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమం మణికొండ, నిక్నంపూర్ డివిజన్ ల బిజెపి నాయకులు శ్వేత, రవీందర్ రెడ్డి, బాల్ రెడ్డి , ఎర్రోళ్లవేణు కుమార్ తదితరుల ఆధ్వర్యంలో స్థానిక కార్యకర్తలతో కలిసి జెండాలు ఊపుతూ, మోడీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ భారీ కాన్వాయ్‌తో పరేడ్ గ్రౌండ్స్ వైపు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధికి మోడీ నాయకత్వం ఎంతో అవసరమని, పరేడ్ గ్రౌండ్ సభ తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త మార్పును తీసుకువస్తుందని" ఈ సందర్భంగా నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభకు తరలివెళ్లారు.

కొండగట్టు గుట్ట ప్రాంతంలో కుళ్లిన శవం లభ్యం

మల్యాల, మే 10 (మల్యాల):

కొండగట్టు గుట్ట బొజ్జ పోతన్న ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి దాదాపు 60నుండి 70 సంవత్సరాల వయస్సుగల పురుషుడు మృతిచెంది ఎండిపోయి ఉండడంతో స్థానికులు సమాచారం తెలపడంతో శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించిడం జరిగిందని మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలియలేదని ఎస్ఐ నరేష్ కుమార్ వివరించారు.

వారోత్సవాలను వాయిదా వేయాలి

- ఇటు జనగణన, అటు విద్యా వారోత్సవాలు సాధ్యపడదు
- జన గణన విధుల్లో విద్యా వారోత్సవాలు ఏమిటి ? టీచర్ ఎలా పాల్గొంటారు
- టీఎస్ యుటిఎఫ్ తీవ్ర ఆరోపణలు

కొడంగల్, మే 10(నినాదం)

రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధ ప్రక్రియ జనగణన కార్యక్రమం ఈనెల11 తేదీ నుండి ప్రారంభమౌతున్న తరుణంలో, దానికి భిన్నంగా అదేరోజు విద్యాశాఖ అధికారులు విద్యా వారోత్సవాలు నిర్వహించాలని ఎలా ఆదేశాలు జారీ చేస్తారని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గౌరారం గోపాల్,ఎండి అలీముద్దీన్ విద్యాశాఖ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ తక్షణమే విద్యా వారోత్సవాలను జూన్ 10 తేదీ తరువాత నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రధానమైన కార్యక్రమం నిర్వహించతలపెట్టినప్పుడు కనీసం ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం ఆనవాయితీ అని, దానిని పాటించకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం వల్ల విద్యా లక్ష్యాలను నీరుగార్చడమేనని వారు తెలిపారు. విద్యాశాఖకు చిత్తశుద్ధి ఉంటే విద్యా వారోత్సవాలను తక్షణమే వాయిదా వేయాలని, లేని పక్షంలో ఉపాధ్యాయులు లేకుండానే కార్యక్రమంగా తూతూ మంత్రంగా మారుతుందని అధికారులు గ్రహించాలని వారు పేర్కొన్నారు.

బహుజన శ్రామిక వర్గ ఐక్యతే

'మేడే' అమరవీరులకు నివాళి

బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

నిజామాబాద్ ప్రతినిధి, మే 10 (నినాదం)

ప్రపంచ శ్రామిక వర్గ హక్కుల సాధన దినోత్సవం" మేడే" అమరవీరుల స్ఫూర్తిని భారత బహుజన కార్మిక వర్గ ఐక్యత సాధన లక్ష్యంగా ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ పిలుపునిచ్చారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్ లో మేడే అమరవీరుల స్ఫూర్తి సభను బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు.ద

ఈ కార్యక్రమానికి బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్ధి రాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న బహుజన కార్మిక వర్గ వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయాలని పార్లమెంట్ లో చట్టం చేస్తూ బహుజన శ్రామిక వర్గాన్ని అణిచివేసేందుకు కుట్రలు పన్నుతున్న ఉత్తరాది ఆధిపత్య అంబానీ ఆదాని పెట్టుబడిదారులకు దోపిడి వర్గాలకు కొమ్ము కాస్తున్న మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ధి రాములు మాట్లాడుతూ మేడే

వారోత్సవాల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత రంగంలోని బీడీ, మున్సిపల్ గ్రామ పంచాయతీ హమాలీ ఆటో ట్రాన్స్ పోర్ట్ భవన నిర్మాణ కార్మికులు సమాన పనికి సమాన వేతనం సాధన కోసం సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం బహుజన శ్రామిక మహిళల శ్రమ దోపిడి విధానాలు అమలు చేయడంలో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ లు రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయాలని చూస్తున్నారు. అదేవిధంగా మహిళా రిజర్వేషన్ బిల్లులో బహుజన కులాల మహిళలకు వాటా లేకుండా ఆధిపత్య కులాల యాజమాన్యంలోని అగ్రవర్ణ అగ్రకుల మహిళలకు ప్రయోజనం కలిగించే విధంగా మహిళా రిజర్వేషన్ బిల్లును తేవాలనే కుట్రలు పన్నుతున్న విషయాన్ని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్ లో బిల్లును ఓడించడం అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్స్ రాష్ట్ర కో– ఆర్డినేటర్ తలారి ప్రవీణ్, బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ బిడిఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.ఆనంద్, జిల్లా అధ్యక్షులు తల్లారే సంజయ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ బిఎల్ టీయూ జిల్లా ప్రధాన మేకల రాజేందర్, మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు గౌడెల్లి గంగా శంకర్, ప్రధాన కార్యదర్శి ఎం.మక్కల ఎల్లయ్య, నాయకులు నవీన్ , బిఎల్ టీయూ జిల్లా ఉపాధ్యక్షులు యాటల అనిల్ కుమార్,బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బి.జగదీష్, బహుళజన బీడీ టేకేదర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు డి. పొశెట్టి, బిదాస్ గణేష్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన రాష్ట్ర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ని బూత్ స్థాయి నుండి అభివృద్ధి చేయాలి

అల్వాల్, మే 10 (నినాదం)

మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులుమైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి ఇన్చార్జి తోట లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో 194వ డివిజన్ ప్రెసిడెంట్ మల్లెల, శివ ఇంటి దగ్గర అన్ని కమిటీల మీటింగ్ ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని ఓటర్లను నమోదు చేయాలని పేర్కొన్నారు. అంతర్గత విభేదాలకు అవకాశం ఇవ్వకుండా కలిసికట్టుగా పార్టీని ముందుకు నడపాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ప్రెసిడెంట్ కేబుల్ శేఖర్, నిమ్మ, అశోక రెడ్డి, బాలకృష్ణారెడ్డి, టీవీ భాస్కర్, జనార్ధన్, కె. వెంకట్రావు, ఈ జనార్ధన్, రేవంత్ కుమార్, శంకర్ గౌడ్, ఎం బి లక్ష్మి, జ్యోతి, బి దేవిక, ప్రభావతి రెడ్డి, ఏ దీపిక, సి, రుక్మిణి ,సి ,అనిల్ కుమార్ , జి మోహన్ రావు ,సయ్యద్ ఇబ్రహీం, ఆర్ కిరణ్ కుమార్, ఏ ,సాయికుమార్ ,ఎం శ్రీనివాస్, బి సునీల్ కుమార్ ,డి రాజేంద్ర కుమార్, , కె వి ,సాయికుమార రు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటం చేయాలి

పుస్తకాల నర్సింగరావు పిలుపు

రాజేంద్రనగర్, మే 10 (నినాదం):

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగరావు పిలుపునిచ్చారు. ఆదివారం రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని ఏఆర్ దేవరాజ్ భవన్ లో 18 శాఖల కార్యదర్శులు, ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షత వహించారు.

నిరంతర పోరాటాలు: రాష్ట్ర జిల్లా కమిటీలు ఇచ్చే పిలుపులతో పాటు, స్థానిక సమస్యలపై పార్టీ శ్రేణులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పోరాటాలు చేయాలని నర్సింగరావు సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా శాఖా సమావేశాలు నిర్వహించాలని, మండలంలోని అన్ని ప్రజా సంఘాలను బలోపేతం చేయాలని నిర్ణయించారు. త్వరలోనే మండలంలో అఖిల భారత యువజన సమైక్య , అఖిల భారత విద్యార్థి సమైక్య మండల మహాసభలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు ప్రజాసంఘాల అధ్యక్ష కార్యదర్శులు : జి సత్యం, సాధానంద గౌడ్,సయ్యద్ ఖాజా, పాండు, సాబేరు హుస్సేన్ బాయ్, పుష్ప, శాంతమ్మ, సరూప వాణి, కృష్ణ, కాజా, ప్రతాపరెడ్డి, నవీన్ కుమార్, చారి తదితరులు పాల్గొన్నారు.